

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రజల ఆరోగ్య సమాచారాన్ని సేకరించాలి



**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 15వ తేదీ నుంచి అక్టోబర్ ఆఖరు వరకు ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్ సర్వేలో ప్రజల ఆరోగ్య సమాచారాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని డెమా అధికారి బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెంచలయ్య ఆదేశాలతో ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేసేందుకు ఎంపిక కాబడిన నోడల్ అధికారులు, అదనపు బృందసభ్యుల సమన్వయ సమావేశం సమావేశ మందిరంలో జరిగింది, ఈ సందర్భంగా సర్వే చేపట్టవలసిన జిల్లాలోని గ్రామాల్లో ముందుగా నిర్ధేశించిన తేదీల్లో ఇంటింటిని సందర్శించి ఆరోగ్య పథకాలు, సేవల కల్పన, గర్భవతులకు అందుతున్న ఆరోగ్య ప్రయోజనాలు, వ్యాధులపట్ల అవగాహన, వాటి నివారణ, ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలు, అసంక్రమణ వ్యాధుల నివారణ మొదలగు వాటి గురించి ఆరోగ్య అవగాహన కొరకు విద్యను అందించాల్సి ఉందని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం జిల్లా గణాంకాధికారి కె సహన మాట్లాడుతూ సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వర్తించి ప్రజల ఆరోగ్య వివరాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఈఈఓ బి నరసింహారావు, కె కనకరత్నం, జి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు



**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసు అక్రమ కేసని ఐఏఎస్ మాజీ అధికారి రమేష్ చెప్పడంతో కావాలనే బాబుని జైలుకు పంపించేందుకు పక్కా ప్రణాళికా ప్రకారం కుట్ర పన్ని చంద్రబాబునాయుడుని జగన్ జైలుకు పంపాడని మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు ఆరోపించారు. బుధవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడుని ఏమి చేయలేక అక్రమంగా అరెస్టు చేయించి జగన్‌రిమాండ్‌కు తరలించారన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు టీడీపీ భయపడదన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలకు స్వచ్ఛంధంగా సిపిఎం నాయకులు, లాయర్లు సం ఘీభావం ప్రకటించి దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, కువ్వారపు బాలాజీ, మామిడాల మధు, కప్పిర రేవతి, అన్నంగి ప్రసాద్, కప్పిర శ్రీనివాసులు, అకుల హనుమంతురావు, ఖాదర్‌బాష, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, పొత్తూరి శైలజ, మొయినుద్దీన్, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, శ్రీదేవి, సుశీలమ్మ, జహీర్, జాఫర్‌షరీఫ్ పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారని తేటతెల్లం



**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబునాయుడుపై జగన్ కావాలనే అక్రమ కేసును బనాయించి జైలుకి వెళ్ళేలా కుట్రలు చేశారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదని మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలో పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి, శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ ఐఏఎస్ అధికారి రమేష్ స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబుని అరెస్టు చేయడం అక్రమమని చెప్పడంతో కావాలనే రిమాండ్‌కి పంపించినట్లు అర్థం చేసుకోవచ్చని అన్నారు. చంద్రబాబునాయుడుపై రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో అది ఓర్వలేని జగన్ అభద్రతాభావంతో ఈ అక్రమ కేసుపెట్టి జైలు పాలైయ్యేలా చేశారని మండిపడ్డారు. రమేష్ వాంగ్మూలంతోనే చంద్రబాబుపై కేసు పెట్టామని చెపుతున్న ప్రభుత్వ పెద్దలు ఇప్పుడేమంటారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్భంధాలు, పాశవిక చట్టాలతో పనిలేకుండా గుసగుసల ఉద్యమం మొదలు పెట్టమన్నారు. రాజోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలందరూ ఓటు ద్వారా టీడీపీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, మన్నెం పెంచలనాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శైలేంద్రబాబు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిది పఠాన్ సాబిర్‌ఖాన్, పముజుల ప్రదీప్, పనబాక భూలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధారవీంద్ర, బి మురహరి, సీహెచ్ మహేష్, బి నరసింహగిరి, రఘు, కంటేసాయిబాబా, అల్లాబక్షు, సారంగం గున్నయ్య, కనపర్తి గంగాధర్, నెల్లూరు మురళినాయుడు, సాయిసునీల్, పురుషోత్తం, ఏ శ్రీనివాసులు, ఎన్ మదన్‌కుమార్‌రెడ్డి, షంషుద్దీన్, శివాచారి, వి రమేష్‌చౌదరి, వనజారెడ్డి, తోట శోభారాణి, చేజర్ల కవిత, పట్నం అరుణమ్మ, పద్మ, శాంతి, పద్మజ, నెల్లూరు బుజ్జమ్మ, కరీమా, దేవి, లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోని లారీ ఢీకొనడంతో నాగేశ్వరరావు మృతి

**కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వెళుతుండగా ఆటోనీ లారీ ఢీకొనడంతో ఆటో పల్టీలు కొట్టి అందులో వున్న అర్జి నాగేశ్వరరావు(54) మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన చౌటపల్లి శ్రీను ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. వారి గ్రామం నుండి 400 మంది తిరుమలలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు సైకిళ్ల మీద బయలుదేరారు. చౌటపల్లి శ్రీను ఆటోలో వంట సామాగ్రి, వంట మనుషులు అర్జి నాగేశ్వరరావు, తత్రా శ్రీను, మారెడ్డి రాంబాబు, గుత్తుల రాజా, ఉల్లి విష్ణుమూర్తిలు వస్తున్నారు. మార్గమధ్యంలోని కావలి ముసునూరు జాతీయ రహదారిపై బ్లూమూన్ దాబా వద్ద వచ్చే సరికి బుధవారం ఉదయం ఒంగోలు నుండి నెల్లూరు వెళ్తున్న లారీ ఆటోని వెనుక నుండి ఢీకొట్టింది. ఆటో రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న అర్జి నాగేశ్వరరావుకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. నాగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటూరి రాజేష్ కార్యాలయంలో ఆమరణ నిరాహార దీక్షలు

**కందుకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పిలుపుమేరకు ఆయన కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు బుధవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ముందుగా కార్యక్రమాన్ని సంగా రాముకు బత్తిన వెంకటేశ్వర్లు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి డిపాజిట్ దక్కే అవకాశం లేదని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసును బనాయించి అరెస్టు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ దీక్షలో మాదాల రవీంద్ర, పాలడుగు మనోజ్, నల్లమోతు శ్రీహరి, సంగరాము, మండల ప్రధాన కార్యదర్శి కల్వకూరి మణికుమార్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాములకు సహకారం అందించిన జనసేన నాయకులు

**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోకవర్గానికి చెందిన 400 మంది వెంకటేశ్వర మాల వేసుకుని సైకిల్‌పై తిరుపతికి బయలుదేరారు. మార్గమధ్యంలోని కావలి జాతీయ రహదారిపై స్వాములకు సంబంధించిన అన్నం బండి ఆటోను లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరు మందిలో ఒకరు మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషంగా వుండటంతో నెల్లూరుకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కావలి జనసేన పార్టీ నాయకులు హుటాహుటిన సంఘటన స్థలానికి, హాస్పిటల్‌కు వెళ్లారు. వారికి అండగా వుండి వారికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. 400 మందికి భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మను వెంకట సుబ్బయ్య, ఆలా శ్రీనాథ్, సుధీర్, పొబ్బా సాయి, నాగార్జున, నయీం, ప్రవీణ్, రవి, ఆది, జానీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## యల్లాయపాలెం పిహెచ్‌సిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**కొడవలూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ పెంచలయ్య బుధవారం యల్లాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, పరిశీలించడం జరిగింది. సెప్టెంబర్ నెలాఖరు నుండి జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును విజయవంతం చేయవలపిందిగా పిహెచ్‌సి అధికారులను ఆదేశించారు. అందరూ తప్పనిసరిగా ఫేస్ ఆధారిత హాజరు సకాలంలో వేయవలెనని ఆదేశించారు.

# ఆరోగ్య సమస్యల పరిష్కారానికే 'జగనన్న ఆరోగ్య సురక్ష'




**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15వ తేదీ నుండి 45 రోజులు పాటు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, జడ్పీ సీఈఓ చిరంజీవి, డీపీఓ సుస్మిత, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, ఆరోగ్య కోఆర్డినేటర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్ నాథ్, ఐసీడీఎస్ పీడీ హేన సుజన తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడం, అలాగే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొనేలా ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కల్పించడం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజలకు అవసరమైన సుమారు 98 లక్షల సర్టిఫికేట్లు అందజేసి వారి సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని, అదే స్ఫూర్తితో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా అన్ని జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని సంబంధిత లైన్ డిపార్టుమెంట్ల అధికారులు అందరూ సమన్వయంతో వ్యవహారిస్తూ మంచి ఫలితాలను సాధించేలా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈనెల 15నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, 16 నుండి ఏఎన్ఎం/సీహెచ్ఓల ఇంటింటి సర్వే నిర్వహించి సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, తగిన బరువు లేని పిల్లలు, నాన్ కమ్యూనబుల్ వ్యాధులతో బాధపడేవారి వివరాలను జగనన్న ఆరోగ్య సురక్ష యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సెప్టెంబరు 30నుండి ప్రతి మండలంలో రోజుకి కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తగా ఉన్న 678 మండలాల్లో ప్రణాళిక బద్దంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల 30వ తేదీన ప్రతి మండలంలో ఒక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి మండలంలో నెలకు కనీసం 4 గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల సిబ్బందిని, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్య నిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలోనూ నిర్వహించే ఈవైద్య శిబిరాల్లో సంబంధిత ఎంపీడీఓ, తహశీల్దార్, స్థానిక పీహెచ్‌సీ వైద్యులు తప్పనిసరిగా పాల్గొనే చూడాలన్నారు. ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన ఔషధాలను వెంటనే అందజేయాలని, అందుకు అవసరమైన ఔషధాలు అన్నింటిని ముందుగానే నిల్వ ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసుకుని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ఆదానీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సమావేశం



**ముత్తుకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త** ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తుకూరులో బుధవారం ఆదానీ ట్రస్ట్, కృష్ణపట్నం వారు విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి శ్రీనివాస్, మోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు ఏయే రంగాల్లో ఆసక్తి ఉందో తెలపాలని కోరారు. దానికి తగినట్లుగా ఆయా రంగాల్లో నిపుణులను ప్రతి నెల స్కూల్‌కు తీసుకు వస్తామని తెలిపారు.

వారు వారి వృత్తిలో ఏ విధంగా పైకి వచ్చారు, దాంట్లో ప్రస్తుత అవకాశాలను వివరిస్తారని చెప్పారు. దాంట్లో ప్రస్తుత అవకాశాలను వివరిస్తారని చెప్పారు. అలాగే ఈ స్కూల్ నందు చదివి బెంగుళూర్‌లో సాఫ్ట్ వేర్‌గా పనిచేస్తున్న ఆలపాక మానస విద్యార్థిగా, ఉద్యోగ పరంగా తన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి, ఆదానీ ట్రస్ట్ ప్రతినిధులు శ్రీనివాస్, మోహిత్, బాలచంద్ర, అరుణ్‌కుమార్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు



**ఆత్మకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రనభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తున్న ఆత్మకూరు శాసనసభ్యులు మేపాటి విక్రమ్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతి ఇంటికి తాగునీటిని అందించేందుకు ప్రనత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఏఆర్పటు చేసిన జలజీవన్‌మిషన్‌ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే విక్రమ్‌తెడ్డి చొరవతో రెండుదశలో సుమారు 59.08కోట్ల పనులు మంజూరు చేయించారు. జలజీవన్‌మిషన్ ద్వారా మొదటి విడతలో 20.25కోట్ల నిధులతో 311పనులుమంజూరు కాగా అందులో 100కు పైగా పనులు ఇప్పటికే పూర్తికావడం విశేషం. జిఒ నెంబర్ 918 ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో 71పనులకు 28.40 కోట్లతో ఎస్సీ , ఎస్టీకాలనీల్లో ప్రతి నివాసానికి మంచినీరు నేరుగా అందించేందుకు 65ఓవర్‌హెడ్ ట్యాంక్ ల నిర్మాణ పనులను త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. 2వ విడతలో మండలాల వారీగా ఏఎస్‌పేట మండలంలో 9పనులకు 166.20లక్షలు, అనంతసాగరం మండలానికి 8పనులకు 202.50లక్షలు, ఆత్మకూరుకు 34పనులకు 1744.50లక్షలు, చేజర్ల 3పనులకుగాను 83,40లక్షలు, మర్రిపాడు మండలానికి 11పనులకు గాను 534.40లక్షలు, సంగం మండలానికి 6పనులకు గాను 128.70 లక్షలు మంజూరు చేయించారు. ఈ పనుల్లో ప్రధానంగా ఎస్సీ కాలనీల్లో63పనులు, ఎస్టీకాలనీల్లో 8పనులను మంజూరు చేయించడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలు తాగునీటికి ఇబ్బంది పడకుండా నేరుగా వారి గడపకే మంచినీరు అందించనుంది.

## ఆకతాయి పనికి ప్రాణం మీదకు తెచ్చుకున్న విద్యార్థి



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి రైల్వే స్టేషన్‌లో ఆకతాయి పనికి ఓ విద్యార్థి ప్రాణం మీదకు తెచ్చుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కావలి రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. కావలి బుడమగుంట కాలనీకి చెందిన పాలకీర్తి అఖిల్ కళాశాల నుంచి వస్తూ కావలి రైల్వే స్టేషన్‌లో ఆగివున్న గూడ్స్ రైలులో ఏముందో చూడాలని బోగీకి వున్న నిచ్చెన ఎక్కాడు. బోగీ పైన వున్న రైల్వే విద్యుత్ హైటెన్షన్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అఖిల తీవ్రంగా గాయపడటంతో 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**కందుకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త** నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిసనరగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కందుకూరులో తెలుగు తమ్ముళ్ల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సారధ్యంలో కందుకూరు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద జరిగిన దీక్షలో పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తరలివచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మాజీఎమ్మెల్యే దివి శివరాం, పలువురు ముఖ్యనేతలు దీక్షలో కూర్చున్నారు. మొదటిరోజు వలేటివారిపాలెం మండలం నుంచి పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం అధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు ప్రకటించారు. పార్టీ నేతలందరూ సర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, పొన్నగంటి రామయ్య, తదితరులు దీక్షను ప్రారంభించారు. ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులు బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్‌నాయుడు, మురళీధర్, శంషుద్దీన్, వెంకటేశ్వరరావు తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీఅధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా, మండలస్థాయి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో సక్రమంగా ఓటర్ల జాబితా సంక్షిప్త కార్యక్రమం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** ఓటర్ల జాబితా సంక్షిప్త కార్యక్రమం జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో గుర్తించిన పెండింగ్‌లో ఉన్న అన్ని ఓటర్లు క్లైయిములు, అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు తప్పులకు తావులేని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా రేషనలైజేషన్ పక్రియపై సూచనలు ఉంటే వెంటనే అందజేయాల్సిందిగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చక్కగా జరుగుతుందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, వైసీపీ ప్రతినిధి మందల వెంకట శేషయ్య, టీడీపీ ప్రతినిధి భువనేశ్వర ప్రసాద్, బీజేపీ నుండి శ్రీరామ్ పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన కొత్తసత్రం విద్యార్థులు



**కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్‌రోప్ పోటీలలో కావలి రూరల్ మండలం కొత్తసత్రం హైస్కూలు విద్యార్థినులు కె.మాధవి, కల్పన, శాలిని, జ్యోతి, సరితలు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ మురళి, ఉపాధ్యాయులు ఈ విద్యార్థినులను అభినందించి మాట్లాడారు. బంగారు పతకాలు సాధించి పాఠశాలకు మంచిపేరు తెచ్చారన్నారు. ఈ విద్యార్థినులు జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ విద్యార్థినులను అభినందించారు.

## మచ్చలేని చంద్రన్నకు మచ్చ తెచ్చిన సియం జగన్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేనిపోని అక్రమ కేసులు అంటగట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మచ్చతెచ్చాడని త్వరలో మూల్యం చెల్లించుకుంటారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో మాలేపాటి ఆధ్వర్యంలో కావలి పట్టణ టిడిపి నాయకులతో రిలేనిరాహార దీక్షలు మొదటి రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ధర్నాలు, దీక్షలు, నిరసనలు తెలియజేయడం జరిగిందన్నారు. 72 సంవత్సరాల వయసు కూడా చూడకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడుకి ఒక నోటీసు కూడా ఇవ్వకుండా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జిల్లా అధికారులంతా వైసిపి నాయకులకు తొత్తులుగా మారి వారు ఏది చెబితే అదే చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో వైసిపి నాయకులైనా, అధికారులైనా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. నారా చంద్రబాబునాయుడు బయటకు వచ్చేంత వరకు ఈ రిలేనిరాహారదీక్షలో రోజుకు ఒక మండలం చొప్పున కొనసాగిస్తామన్నారు. సియం జగన్‌రెడ్డి 16 నెలలు జైలులో వుండి వచ్చాడని ఆయనకు వున్న మచ్చను మా నిస్వార్థ ప్రజానాయకుడు నారా చంద్రబాబునాయుడుపై కూడా మచ్చతేవాలని అక్రమంగా అరెస్టు చేశారని దుయ్యబట్టారు. సియం జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో కనపడని అవినీతి ఇప్పుడు కనిపించిందా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేసి సియం జగన్‌రెడ్డి ఢిల్లీకి వెళితే సరిపోదన్నారు. చంద్రబాబునాయుడు ఎక్కడ వున్నా తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. సియం జగన్‌రెడ్డి దీనికి మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరికలు చేశారు. మొదటి రోజు దీక్షకు కావలి పట్టణంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది తరలివచ్చారు. సియం డౌన్‌డౌన్, చేతకాని సియం దిగిపోవాలి, తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ దీక్ష శిబిరంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, మొగిలి కల్లయ్య, ఏగూరు చంద్రశేఖర్, షేక్ మస్తాన్, మండవ వెంకట్రావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్, మంచాల ప్రసాద్, తటవర్తి వాసు, దావులూరి దేవకుమార్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, గొట్టిపాటి రాము, గుండ్లపల్లి శివాజీ, మహాశక్తి మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలదంకిలో బి.జె.పి నాభూమి,నాదేశం




**జలదంకి, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో బుధవారం భారతీయజనతాపార్టీ నాభూమి, నాదేశం కార్యక్రమాన్ని చేపట్టింది. తొలుత గ్రామంలోని జానకీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన అనంతరం మండలపార్టీ అధ్యక్షుడు మారెళ్ళ బ్రంహారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంబించారు. యువమోర్చ రాష్ట్ర సోషల్‌మీడియా కోకన్వీనర్ వద్దే శ్రీనాద్‌రెడ్డి ఆధ్యర్యంలో కార్యక్రమానికి శ్రీకారంచుటారు. ముందుగ ఆయల ప్రాంగణంలో మట్టిని సేకరించి అనంతరం ఇంటింటికి వెళ్ళి నమూ నాలను తీసుకున్నారు. ఈసందర్భంగ మారెళ్ళ మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలో దేశంలోని అన్ని ప్రాంతాలలో సేకరించిన మట్టిని అమరవీరుల త్యాగాలకుగుర్తుగ డిల్లీలో నిర్మిస్తున్న అమృతవనంకోసం ఉపయోగిస్తారని అన్నారు. శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు వివిద గ్రామాలు, రాష్ట్రాలు, మతాలు కులాలు, ఒకటేయని చాటిచెప్పి, అందరిలో ఐక్యత పెంచాలనే దృధసంకల్పంతో మట్టినిసేకరించి అమృతవనాన్ని రూపొందించి మనమంతాఒక్కటే అనిచాటిచెప్పే ప్రయత్నమే కార్యక్రమ ఉద్దేశ్యమని వివరించాడు. ఈకార్యక్రమంలో మండల కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి, యువమోర్చా ఉపాధ్యక్షుడు కమతం బాలకోటయ్యయాదవ్, కార్యదర్శి కుట్టుబోయిన ప్రవీణ్‌కుమార్, ఎ.బి.వి.పి నాయకులు చిరుకురుపాటి సతీష్‌కుమార్, ఉదయగిరి నవీన్, సబ్బా నందిర్ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు



రాపూరు, సెప్టంబరు13ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు బుదవారం నుండి ప్రారంభమైనాయి. ఈ పోటీలను పాఠశాల ప్రదానోపాధ్యాయుడు దయాకర్ రావు ప్రారంబించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో బుదవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటుఈ పోటీలను పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అథ్లేటిక్స్ లో వాలీబాల్, బ్యాట్మెంటెన్, కబ్బాడ్డీ, త్రో బాల్, రింగ్ బాల్ పోటీలను నిర్వహిసుతన్నట్లు తెలిపారు. ఈ పోటిలలో మండలంలోని పది పాఠశాలలకుచెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోంటున్నట్లు తెలిపారు. ఇక్కడ ఆడి గెలుపొందిన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో వెంకటగిరిలో పోటీలు జరుగుతాయని మండల కో ఆర్డినేటర్ పిడి రమేష్ తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, రాజేష్, శివ, విజయ కుమారి తదితరులున్నారు.

## ఆయుష్మాన్ భవ గోడపత్రికను ఆవిష్కరించిన డీఎంహెచ్ఓ

**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు ఆయుష్మాన్ భవ గోడపత్రికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఆరిష్కరించారు. ఈ ఆవిష్కరణలో డిపిఎంఓ డాక్టర్ ఎం రమేష్, హెచ్‌డబ్యూఓ డాక్టర్ కె బ్రహ్మేశ్వరరెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై పాలకులపై తిరుగుబాటు



**నెల్లూరుఅర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకై త్వరలో జరగనున్న అత్యవసర పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, అందుకు ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో పాలక, ప్రతిపక్ష పార్టీలు కృషి చేయాలని ఎంఎస్‌పి ఎమ్మార్పీయస్ జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ, ప్రతిపక్షాలు ఎస్సీ వర్గీకరణకై స్పందించకుంటే తిరుగుబాటు తప్పదన్నారు. ఈ పార్లమెంటు సమావేశంలోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుకునే ప్రతి మాదిగ, మాదిగ ఉప కులాల పెద్దలు దీక్షకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ కొళ్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీయస్ జిల్లా కోకన్వీనర్ సూరిపాక ఉదయ్‌కృష్ణ మాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు గంటపట్ల లక్ష్మమ్మ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కోకన్వీనర్ మంద సుజాత, ఎమ్మార్పీయస్ జిల్లా కోకన్వీనర్ కె.చందు మాదిగ, గోచిపాతల రాఘవులు, టి.మస్తాన్, ఎంఎస్ఎఫ్ నాయకులు కె.నాని, ఇ.మహేష్, డి.వంశీ, శ్రీహరి, రాంబాబు, ఎన్.వెంకటరమణయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయుఎ యూనియన్‌కి ప్రభుత్వ గుర్తింపు




**ఉదయగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం స్ధానిక ఆర్టిసి డిపోవద్ద ఎంప్లాయిస్ యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్‌లకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన సందర్భంగా బుధవారం సంబరాలు జరుపుకున్నారు. గెట్‌టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తపరచారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు విజయ్‌బాస్కర్‌రెడ్డి, మౌలాలి మాట్లాడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అనేకసార్లు కార్మిక సంఘాలు గుర్తింపుకోసం ఎన్నో ప్రయత్నాలు చేశాయని ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ విన్నపాలు ఆలపించి ప్రభుత్వం ద్వారా గుర్తింపు జివో ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి యూనియన్‌నయకులు, కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** చేజర్ల మండలం మైపాటివారికండ్రిక ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డిని బుధవారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీనివాసులురెడ్డిని గ్రామ సరపంచ్ మాతంగి పెంచలయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు మాలపాటి పెంచలరెడ్డి, మాలపాటి రత్నారెడ్డి , గ్రామస్తులు కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా పెంచలరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులురెడ్డి పనితీరును ప్రశంసించి అభినందనలు తెలిపారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



**చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** చేజర్ల మండలం నాగులవెలటూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చాలా కాలంగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న డి.రమేష్, పి.శంకరయ్య, వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయులను ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు కేశవచౌదరి బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులను శాలువాలు , పూలమాలలతో ఘ నంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులకు బదిలీ అనివార్యమే అన్నారు. ఇటీవల పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ధనుంజయను ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని స్మరిస్తూ ఉద్వేగానికి గురయ్యారు. విద్యార్థులు బాధాతప్త హృద యాలతో వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయురాలు బోల్ల శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు పంపిణీ

**చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని మైపాటివారి కండ్రిక గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పెన్షన్లు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాతంగి పెంచలయ్య, వైసిపి నాయకులు మాలపాటి పెంచలరెడ్డి, మాలపాటి రత్నారెడ్డిలు నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ కరునతేజ్, వాలంటీర్లు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయచవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి



**ఉదయగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం పరిధిలో జరిగే వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలకు సంబందించి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసే నా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సి.ఐ వి.గిరిబాబు సూచనల మేరకు ఈనెల 18 నుండి ప్రారంభం అయ్యేఉత్సవాలకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటు విద్యుత్ షార్టు సర్క్యూట్ లు, అగ్నిప్ర మాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచిం చా రు. నిర్వాహకులు చవితి సందర్భంగా రికార్డుడ్యాన్స్‌లు, అశ్లీల కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేని ఉత్సవాలు జరుపుతు ప్రజలకు ఇబ్బంది కరంగా ఉండకూడదని తెలిపారు.

## నేడు ఆత్మకూరులో జరిగే రిలే నిరాహారదీక్షలకు తరలిరండి

**చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు , మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినందుకు నిరసనగా టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు , మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పిలుపుమేరకు గురువారం జరిగే ఆత్మకూరు మున్సిపాల్టీ బస్టాండు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు రిలే నిరాహారదీక్షలు చేపడతామని మండల టిడిపి అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని, చేజర్ల మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.

## వైసిపికి లేని 145 సెక్షన్ తెలుగుదేశానికి వర్తిస్తుందా?



**కలిగిరి, శప్టెంబర్13, ప్రభాతవార్త;** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్ట్‌చేసే వైసిపి నాయకులు పండుగలు చేసుకొని బాణాసంచా పేల్చి రోడ్డుమీదకు వచ్చి స్వీట్లు పంచుకుంటేలేని 145సెక్షన్ చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శాంతియుతంగా ర్యాలీలు, దర్నాలు చేస్తే పోలీసులు ఎక్కడి కక్కడ అరెస్ట్ లుచేయడం 145సెక్షనంటూ గృహనిర్బంధనలు, కేసులు పెట్టడం ఈ ప్రభుత్వానికే వర్తిస్తుందని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నేతలు విమర్శించారు. టెలుగుదేశంపార్టీ ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి రిలే నిరాహార ధీక్షలు కలిగిరి టిడిపి కారాలయ ఆవరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్తాయి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ,అనుబంద సంస్త నేతలు పాల్గొన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొని సంఘీబావం తెలిపారు. ఈసందర్బంగా మాజీ జడ్పీచైర్మన్ చెంచల బాబు యాదవ్‌మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్‌మెంట్‌లో అక్రమంఆలు జరిగాయంలూ కుట్రపూరితంగా జగన్ ప్రభుత్వం బాబును అక్రమంగా అరెస్ట్‌చేసి రాజమండ్రి చంట్రల్ జైలుకు తరలించడం అక్రమంఅని, అన్యాయమన్నారు. బాబును రిమాండుకు పంపితే వైసిపి నాయకులు రోడ్లమీదకు వచ్చి పండుగలుచేసుకుంటే పట్టించుకోని పోలీసులు బాబుకోసం శాంతియుతంగా దర్నాలుచేస్తే తమ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎన్నికేసులు పెట్టినా ఆరు నెలల్లో జరగనున్నఎన్నికల్లో టిడిపి గెలుస్తుందన్నారు. తమ పార్టీ అదికారంలోకి వచ్చిన 6నెలల్లో అన్నికేసులనూ ఎత్తి వేయడం జరుగుతుందన్నారు. దర్నాలు, ర్యాలీలు చేసుకునే హక్కు తమకుందనే విషయం పోలీసులు గుర్తించుకోవాలన్నారు. మరికొందరు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా రాష్ట్రానికి అవార్డు తెచ్చుకున్న ముఖమంత్రిజగన్మోహన్‌రెడ్డి అదేస్కిల్‌డెవలప్‌మెంట్లో అక్రమాలు జరిగాయని బాబును అరెస్ట్‌చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కలిగిరి మండల అద్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, కాకిప్రసాద్, గంజం రాఘవేంద్ర, చీమల తాతయ్య, బొల్లినేని వెంకట రామారావు , బొల్లినేని వెంకట సుబ్బయ్య ,చితంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, జనసేన నాయకులు క్రిష్ణంశెట్టి దిలీఫ్, కలిగిరి, కొండాపురం, జలదంకి, వింజమూరు, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి, యస్సార్‌పురం మండలటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు



చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త: గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు క్రమం తప్పకుండా పోషకాహారంతోపాటు చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చేజర్ల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు. ఈసందర్భంగా చేజర్ల సెక్టార్ పరిధిలోని చేజర్ల-3 అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌శాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణీలు , తల్లులు పోషక విలువలున్న ఆహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పాలు, గుడ్లు బాగా తీసుకోవాలన్నారు. ఆహారంలో ప్రతిరోజు ఆకుకూరలు, పప్పుకూరలు ఉండేవిధంగా తీసుకోవాలన్నారు. కాగా ఆదూరుపల్లి సెక్టార్ పరిధిలో ని వావిలేరు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మఆ ధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించి పోషక విలువలున్న ఆహారంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు , అంగన్‌వాడీ టీచర్లు మౌనిక, జ్యోతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డిని సన్మానించిన విద్యార్థులు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** జిల్లా స్థాయి ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా అవార్డు అందుకున్న సన్నపరెడ్డి వేణుగోపాల్‌రెడ్డికి తోటపల్లి గూడూరు మండల సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం చిన్న చెరుకూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. పై కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల ఉపాధ్యక్షులు శ్రీ చెరుకూరు శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ తోటపల్లిగూడూరు మండలానికి ఉత్తమ సేవలు అందిస్తున్న ఎంఈఓకి ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత సన్నపరెడ్డి వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో తాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డులు అందుకోవడం జరిగిందని తెలియజేశారు. మండలంలోని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి ప్రభుత్వ పాఠశాలలను పురోభివృద్దిదిశగా తీసుకెళ్తున్నారని అందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. తదుపరి ఎంఈఓ-2 జయరామ నాయుడు మాట్లాడుతూ ఒక మండల విద్యాశాఖాధికారిగా గుర్తింపు రావడం అనేది ఆ మండలంలో పనిచేసేటువంటి ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆములూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల దగ్గర ఎంతో నైపుణ్యంగా వారి వృత్తిని నిర్వర్తించడంలో ఎంతగానో ఎంఈఓ సహకరిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సయ్యద్ ఖాదర్ భాషా, కాంప్లెక్స్‌లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. తదుపరి మండల ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసనాయుడు చేతుల మీదుగా మరి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు చేతుల మీదుగా ఎంఈఓని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆములూరు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## జిల్లా నూతన ఓటర్ల జాబితాను ప్రకటించండి



నెల్లూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త-కలెక్టరేట్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఓట్లు నమోదు చేసుకున్న జాబితాతోపాటూ పాత ఓట్లను తొలగించిన జాబితా వివరాలను వెంటనే ప్రకటించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ను కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈమేరకు వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో సుమారు 27లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని ఎన్నికల కమిషన్ స్వయంగా ప్రకటించటం చూస్తుంటే అధికార పార్టీ నాయకులు చేసిన అవకతవలకు స్పష్టంగా అర్థమౌతున్నాయన్నారు. ఇందుకోసే జిల్లాలో నూతనంగా ధరఖాస్తు చేసుకున్న ఓటర్ల జాబితా, ఓటర్ల జాబితా నుండి తీసివేసిని వ్యక్తుల జాబితాను కోరటం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాను అన్నీ పార్టీలకు అందించిన విధంగానే తమకు కూడా ఇవ్వాలని కోరారు. అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం తెలపిన మేరకు జిల్లాలో ఉన్న దొంగ ఓట్ల లెక్కలను అధికారులు సత్వరమే తేల్చి వాటిని జాబితా నుండి తొలగించాలని కోరారు. అనంతరం నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు 27లక్షలకు పైగా దొంగ ఓట్లు నమెదు కావటం, మరో పక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటూ ఆర్భాటపు ప్రచారాలు భహిరంగంగా చేయటం చూస్తుంటే అధికార పార్టీ నాయకులు కుటిల రాజకీయాలు అర్థమౌతున్నాయన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా రానున్నది జనసేన ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుందర్‌రామిరెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమం

**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమంగా ఉంటారని సూపర్‌వైజర్ శకుంతలా తెలిపారు. మండలంలోను మునులపూడి పంచాయితీలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార మాసో త్స వాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని , తక్కువ ఖరు ్చతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్, క్యాలరీలు, కొవ్వు, విటమినట్లు, ఖనిజ లవణాలు నీరు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. వండిన పదార్థాలపై మూతలు ఉంచాలని పరిశుభ్రంగా పెట్టుకోవాలని అన్నారు. అంగన్‌వాడీకేంద్రంలో ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషకాలు తీసుకొని వినియో గించుకోవాలని సూచించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ప్రతి నెల బరువు, ఎత్తు తీసుకోవాలని చెప్పారు. పిల్లల పట్ల పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. వెంకట రమణారెడ్డి, పంచాయితీ సెక్రటరీ రమణమ్మ, స్కూల్ టీచర్ గిరిజ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మదర్స్ పాల్గోన్నారు.

## పార్టీలకతీతంగా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** పార్టీలకతీతంగా, పారదర్శకంగా సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు చెప్పారు. బోగోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులకు పింఛను కార్డులు, నగదును అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్లు మంజూరులో పారదర్శకత పాటించే వారు కాదని వారికి అనుకూలమైన వారికే ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఇళ్లకు వెళ్లికి అర్హత ప్రాతిపదికన మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పార్టీ మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నేతలు పర్రి అంకులయ్య, టి. రమణయ్యానాయుడు, కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్‌లు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి



**సంగం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** సంగం సర్కిల్ పరిధిలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరి అని సిఐ రవినాయక్ తెలిపారు. ప్రజకలు అసౌకర్యంగా ఉండే పబ్లిక్ ప్రదేశాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదని ఆయన సూచించారు. ప్రజలు పోలీసుల అనుమతులు తీసుకొని ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని అన్నారు. వినాయక మండపాల వద్ద జరిగే సంఘటనలకు కమీటి నిర్వాహకులు బాద్యత వహించాలని చెప్పారు.

## స్కూల్‌గేమ్స్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్



**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండల స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ప్రక్రియ ఘనంగా ప్రారంభమైయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుబల్లిలో పాఠశాలల స్కూల్ గేమ్స్ పెడరేషన్ అండర్ 17, 14 బాలబాలికల 9 క్రీడలకు సంబందించిన సెలెక్షన్స్‌ను పెనుబల్లి గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, ఎంఇఒ దిలీప్‌కుమార్, ఎంఇఒ-2 పి.వి రత్నం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 250 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని చెప్పారు. క్రీడలను మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.వి అనంతకృష్ణ, విద్యాకమీటి చైర్మన్ కె కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సెలక్షన్‌లో మండలంలోని పాఠశాలల సెలక్షన్ కమీటి సభ్యులుగా వ్యవహారించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలి



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు 26 వేల రూపాయలు వేతనం మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలోని ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిడివో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత 17 సంవత్సరాల నుండి ఈ ఉద్యోగానే నమ్ముకొని పనిచేస్తున్నామని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మ్యాండేస్ టార్గెట్ విధానాన్ని రద్దు చేసి ఎఫ్‌టిఇ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని వారికి ఎంపిడివో హామీ ఇచ్చారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 30 నుండి నెల రోజుల పాటు జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ఎఎన్‌యంలు విజయవంతం చేయాలని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఎఎన్‌యంలకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వాలంటీర్లు, ఎఎన్‌యంలు ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వారికి కావాల్సిన అన్ని రకాల పరీక్షలను యాప్ ద్వారా నమోదు చేసి కార్యక్రమం నిర్వహించే రోజు వారందరికి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఈ సర్వేని పకడ్బందీగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జువ్వలదిన్నె వైద్యాధికారి ప్రశాంతి, ఎంఇవో నరసింహారావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కోటేశ్వరి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నూతన పెన్షన్‌ల పంపిణీ



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నూతన పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డిరెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు 23వ డివిజన్ పదారుపల్లి రాజు వారి వీధి-01 సచివాలయం నందు 4, పోలేరమ్మ చెట్టు వీధి-01 సచివాలయం నందు 10, పోలేరమ్మ చెట్టు వీధి-02 సచివాలయం నందు -15, ఇందిరమ్మ కాలనీ సచివాలయం నందు 8, మొత్తం గాను 37 నెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా పథకాలను పారదర్శకంగా అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పలు కారణాలతో సంక్షేమ పథకాలు రానివారు వాలంటీర్ల సహకారంతో సమస్యలను పరిష్కరించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి పుల్లారెడ్డి, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లను గడపగడపకు అందజేసిన కార్పొరేటర్ నాగార్జున



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** మాజీ మంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆదేశాలతో సిటీ నియోజకవర్గ పరిధిలోని 13 వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున తన డివిజన్ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ళకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పలు కారణాలతో గతంలో పెన్షన్లు అందని వారికి అదే విధంగా నూతనంగా అర్హత పొందిన వారికి వాలంటీర్ల సహకారంతో నూతన పెన్షన్లు అందజేశామన్నారు. నిత్యం తాను డివిజన్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులందరికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరికి సంక్షేమ పాలన అందాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం పంపిణీ



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఆదేశాలతో 13వ డివిజన్ బలిజపాలెం అంగన్‌వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో పోషణ మాసోత్సవాన్ని స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు తాజా కూరగాయాలు, శనగరలు, చలివిడి, నువ్వుల చెక్కలు, తాజా పండ్లు తదితర పౌష్టికాహార పదార్థాలను అందజే శారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సమాజం ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పోషకాహార లోపంతో మహిళలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు బలవర్ధక ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అన్నపూర్ణ, సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రిలేదీక్షలు



**మనుబోలు, సెప్టంబర్13, ప్రభాతవార్త:** రాజకీయ దురుద్దేశ్యంతోనే తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడ్ని జైలుకు పంపించారని తెలుగుదేశంపార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. చెన్నై, కలకత్తా 16వ నంబర్ జాతీయరహదారి పక్కన పామాయిల్ తోట వద్ద బుదవారం ఉదయం తెలుగుదేశంపార్టీ సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో రిలేనిరాహారదీక్ష నిరసన శిభిరాన్ని ప్రారంబించి మీడియాతో ఆయన మాట్లాడారు. స్కిల్‌డెవలప్‌మెంట్ సంస్త అవినీతి వుందని సి.ఐ.డి చేసిన అభియోగంలో ఎలాంటిఆదారం లేదని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. 5రాష్ట్రాలలో ఈస్కిల్ డవలప్‌మెంట్ నడిచిందని గుర్తుచేశారు. 2009వ సంవత్సరంలో చంద్రబాబునాయుడికి ముఖ్యమంత్రిగ వున్నపుడు అవార్డు వచ్చిందని అప్పట్లో సాక్షిపేపర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి యాడ్‌వేశారని తెలిపారు. రిమాండ్ రిపోర్టులో ఎక్కడ చంద్రబాబునాయుడు డబ్బులు తీసుకున్నట్లు లేదని బూటకపు కేసు నమోదుచేసి సి.ఐ.డి.ని పావుగ వాడుకొని జైలుకు పంపించారని విమర్శించారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని వైకాప ప్రభుత్వాన్ని జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి పంపీయడం ఖాయమని ఆయన తెలిపారు. ముందుగ ఈశిభిరంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్తాపకులు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రతిమకు పూలమాలలువేసి రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. నల్లబ్యాడ్జీలు ధరించి రిలే నిరాహారదీక్షకు కూర్చున్న నాయకులకు పూలమాలలు వేశారు. చంద్రబాబునాయుడు జిందాబాద్, ముఖ్యమంత్రి జగన్ డౌన్, డౌన్‌అంటు నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో టి.డి.పి అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, పచ్చిపాల రామిరెడ్డినూనె లక్ష్మయ్య, వర్దినేని మస్తాన్‌నాయుడు, మావిళ్ళపల్లి శ్రీనివాసులనాయుడు, బొమ్మి సురేంద్ర, పొదలకూరుకు చెందిన టి.డి.పి మైనారిటి ఉపాధ్యక్షుడు ఎస్.కె జమీర్‌బాష, మైనారిటి నాయకులు ఎస్.కె షరీఫ్, వెంకటాచలం టి.డి.పి నాయకులు ఖయ్యుంఖాన్, అబుబకర్, మహిళానేతలు దువ్వూరు లక్ష్మమ్మ, దారా మేరి, కె హేమ, కలికి రమేష్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్, చేరెడ్డి కోదండరామిరెడ్డి, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతనాయుడు, పూండ్ల దశరథరామిరెడ్డి, అమీర్‌బాష, ఆంజనేయులు, ముధునాయుడు, చ దలవాడ రాజానాయుడు, సర్పంచ్ సునీల్, సాని వెంకటరమణయ్య, చల్లగరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌ని కలిసిన రూరల్ మండల నేతలు



నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌ని హరనాథపురంలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బిలుం శ్రీనివాసులురెడ్డి, పెంచలయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు జనపాల వెంకటరమణారెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సింహాద్రి, కృష్ణయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## కొత్తూరులో పోషక మాసోత్సవాలు

**పాస్‌పోర్టు పోయినది**

నా క్లయింటు వాడ ఉష భర్త విద్యాసాగర్ రెడ్డి ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింట్ యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం B5386031 బుచ్చిరెడ్డిపాళెం లోని మా తండ్రి యింటి దగ్గర పోయినది. ఎవరికైనను దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

వాడ ఉష<br>సెల్ నెం. 9441806815

సం/- ఐ.నరసింహారావు B.A., B.L<br>అడ్వకేట్ & నోటరీ<br>సెల్ నెం. 9848414967

**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని కొత్తూరు దళితవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు పోషకాహర విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమించాలంటే తక్కువ ఖర్చుతో పోషకాహార విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి వితరణ

**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదరణ కేంద్రానికి బుధవారం కాంద్ర సతీష్‌నాయుడు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి దాత ప్రతి నెల నిత్యావసర వస్తువులు అందజేయడంతో పాటు తాగునీటికి బోర్‌వెల్ సదుపాయం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావు సతీమణి కె.భవానీ కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో నూతన పెన్షన్లు పంపిణీ



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో కావలి పట్టణంలోని 32వ వార్డులో నూతన పెన్షన్లు బుధవారం వార్డు ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరా యుడు గుప్తా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా మాట్లాడారు. వార్డులో ఏ సమస్య వచ్చినా అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. వార్డులో నూతనంగా కర్నాటి వెంకటేశ్వర్లు, నాగసూరి సత్యం, ఆకులూరి వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో పెన్షన్లు అందజేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ఇంకా వార్డులో ఏమైనా సమస్యలు వుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, విఆర్వో శ్రీను, సచివాలయసిబ్బంది రాజేష్, శానిటేషన్ ఏడుకొండలు, ఎనిమిటీస్ శ్రీకాంత్, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మన ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇస్నాగోర్ పాళెం గ్రామం దవనెంతమ్మ కాలనీల నూతన యూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్ధవరపు పెంచలయ్య, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాకులూరు శీనయ్య కటారి, తోటపల్లి గూడూరు మండలం అధ్యక్షుడు తాల్పూరు పృథ్వీ, ఇస్నాగోర్ పాళెం గ్రామ గౌరవ అధ్యక్షులు సగిలి రమణయ్య, మన ఎమ్మార్పీయస్ గ్రామ అధ్యక్షులు సగిలి బాబు, ఉపాధ్యక్షులు తగరపు రమేష్, అధికార ప్రతినిధి సిద్ధవరపు హరిబాబు, నెల్లూరు రూరల్ మండలం అధికార ప్రతినిధి సగిలి అమరనాథ్, ఉపాధ్యక్షులు గడి చిన్నయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి సగిలి శీనయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు సిద్ధవరపు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వైఎస్ఆర్‌సిపి నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మూలే వినయ్‌రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఆయన అబిమానులు బుధవారం సంబరాలు నిర్వ హించారు. వెంకటం పేటలోని అభయాంజనేయస్వామి గుడిలో ఆయన పేరుమీద పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అనాథాశ్రమంలోని చిన్నారులకు పెద్దలకు పండ్లు, బోజనం ప్యాకిట్లు అందజేశారు. అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన బారీ కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

## కలిగిరిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష



**కలిగిరి, శప్టెంబర్13, ప్రభాతవార్త,** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. బుధవారం జరిగిన ఈసమావేశం యంపిడిఓ కళాదర్‌రావు అధ్యక్షతన జరుగగా ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు, వైద్యాదికారులు, వాలెంటీర్లు, ఏయన్ యంలు, పంచాయితీ కార్యదర్సిలు, ఆశావాలెంటీర్లు పాల్గొన్నారు. ఈసమావేశమునందు జగనన్నసురక్ష సర్వేకు సంభందించి వాలెంటీర్లు, ఏయన్ యంలు యం.యల్ హెచ్‌పి చేయవలసిన విదానాలు ఇతర విషయాలపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు.

## 14 సంవత్సరాలు సియంగా ఉండి రూ.6 లక్షల కోట్లు అక్రమార్జన చేసిన చంద్రబాబు



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి 6 లక్షల కోట్ల రూపాయలు అక్రమార్జన చేసారని దానిని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బుడమగుంట ఎస్సీ కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వార్డు ఇన్‌చార్జులు, వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. కాలనీలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఇంతకాలం ప్రతిదానికి స్టే తెచ్చుకొని కాలంవెళ్ళదీస్తూ దొంగ లాగా తప్పించుకొని తిరిగాడని విమర్శించారు. ఈ రోజు ఆయన లక్కీ నెం.23లో జైలులో కూర్చోని ఊచలు లెక్కబెడుతున్నాడన్నారు. త్వరలో ఈ అక్రమాలలో వున్న వారంతా జైలుకు వెళతారని చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. విద్యార్థులకు, యువతకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. చంద్రబాబుది స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా విద్యార్థుల, యువత సొమ్ము దిగమింగిన నీచమైన చరిత్ర అన్నారు. ఈ కాలనీలో రెండు రోడ్లు, నీటి సమస్య, కరెంటు సమస్య వుందని తెలిపారు. త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కాలనీలో ఎన్నో అక్రమాలు, కబ్జాలు బయటపడ్డాయని ఎవరైనా ప్రశ్నిస్తే 16 మంది మీద అక్రమ కేసులు కూడా పెట్టడం జరిగిందని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కబ్జాలు, ఆక్రమణలు వుండకుండా వుండాలంటే ఆర్డీవో, జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి పెట్టి ఒక కమిటీ వేసి దొంగ పట్టాలు అరికట్టాలన్నారు. ఖాళీగా వున్న స్థలాలపై విచారణ చేసి అర్హులైన వారికి ఈ స్థలాలు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జ్ నంబూరు వెంకటేశ్వర్లు, నాయకులు పలకా వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి జయరామిరెడ్డి, వేలమూరి జగదీశ్వరరెడ్డి, పలకా నందగోపాల్‌రెడ్డి, శెట్టిపల్లి రమేష్, ఇర్ల సురేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి



**పొదలకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** వినాయకచవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు డిఎస్‌పి నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పొదలకూరు సిఐ సంగమేశ్వంరావు,ఎస్ఐ ఖరిముల్లా స్పష్టం చేశారు.బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ సంగమేశ్వ ర రావు మాట్లాడుతు ఈనెల 18 వ తేది నుండి జరిగే విఘ్నేశ్వర ఉత్సవాలు సక్రమంగా నిర్వహించేందుకు నిబంధనలు పాటించాలని అన్నారు. ఊరేగింపు,నిమ్జనం వంటి అంశాలు స్థానిక పోలీసులకు తెలియ జేయాలని విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుండి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వాటితోపాటు కమీటి ఏర్పాటు చేసి కమీటి వివరాలు తెలియజేయాలని చెప్పారు.విగ్రహాల వద్ద విద్యుత్ వెలుగులకు ఆశాఖ అధికారుల అనుమతులు అవసరమని అలాగే విద్యుత్ ఎలక్ట్రిషన్ వ్యక్తిని నియమించుకొని అతని చేత పనిచేయించుకోవాలని, విగ్రహం నిత్యం ఒ వ్యక్తి కాపలా ఉండాలని సిఐ స్పష్టం చేశారు.

## మొదటి రోజు రిలేనిరాహారదీక్షను విరమించిన మాలేపాటి



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రిలేనిరాహార దీక్ష సాయంత్రం విరమించారు. సిపిఐ నాయకులు ఈ దీక్షలకు మద్దతు ఇచ్చి నిమ్మరసాన్ని అందించి విరమింపజేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఈ రిలేనిరాహార దీక్షలు చేపట్టామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించాలన్నారు. మిత్రపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు మాకు మద్దతు ఇవ్వడం ఆనందంగా వుందన్నారు. అరెస్టులకు, బెదిరింపులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే రోజులు పోయాయని హెచ్చరికలు చేశారు. పోలీసులను మీ గుమస్తాలుగా ఉపయోగించుకోవడం మానుకోవాలని వైసిపి నాయకులకు హితవు పలికారు. సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటరిస్టును ఢీకొట్టిన ఎమ్మెల్యే కాన్వాయ్...విద్యార్థికి గాయాలు



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి విట్స్ కళాశాలలో నాలుగో సంవత్సరం ఇంజనీరింగ్ చదువు తున్న ఇమిడిశెట్టి సాయి బుధవారం బుడమగుంట నుం డి కళాశాలకు బైక్ మీద బయలుదేరాడు. జలదంకి రోడ్డులో ఎమ్మెల్యే కాన్వాయ్ బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో విద్యార్థి సాయికి గాయాలయ్యాయి. కాన్వా య్‌లోని వారు సాయిని కావలిలోని ప్రవీణ్ హాస్పిటల్ లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బ య్య హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. ధైర్యం చెప్పి బంధువులతో మాట్లాడారు.

## స్కూల్ పెడరేషన్ గేమ్స్‌లో " విజేత " విద్యార్ధుల విజయకేతనం



**పొదలకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** పట్టణంలోని రామమందిరం వీధిలో నెలకొన్న విజేత ఇంగ్లీషు మీడియం విద్యార్ధులు మహ్మదాపురంలో బుధవారం హైస్కూల్ నందు జరిగిన మండల స్థాయి స్కూల్ పెడరేషన్ గేమ్స్ నందు అద్లెటిక్స్ విభాగం నందు విజేత స్కూల్ విద్యార్థులు ఘన విజయాన్ని సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.హైజంప్ బాలుర విభాగంలో ఎం.వి శ్వాస్, తొమ్మితో తరగతి మొదటి స్థానాన్ని బి .జ్యోతిరాదిత్య పదోతరగతి రెండో స్థానాన్ని కైవశం చేసుకున్నారు. 4 వందల మీటర్ల రన్నింగ్ రేస్ బాలుర విభాగంలో ఏ .శివకుమార్ (పదోతరగతి ), 15 వందల మీటర్ల రన్నింగ్ రేస్ బాలికల విభాగంలో జి .కావ్యప్రణయిన ( పదోతరగతి ) మూడోస్థానాన్ని,షార్ట్‌పుట్ విభాగంలో పదోతరగతికి చెందిన ఎ శివకుమార్ మూడో స్థానాన్ని సాధించారని స్కూల్ యాజమాన్యం విద్యార్ధులను అబినందించారు.

## ఈ నెల 16వ తేది రాపూరు మండల సర్వసభ్య సమావేశం

**రాపూరు, సెప్టంబరు13ప్రభాతవార్త** ఈ నెల 16వ తేది శనివారం రాపూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు రాపూరు యంపీడీఓఅప్పాజీ తెలిపారు. మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలోమండంలోని వివిద అభివృద్ది పనులతో పాటు, ఇప్పటి వరకు చేపట్టిని, చేపట్టవలసిన పనులపై శాఖల వారిగా నివేదికలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలితో పాటు, అందరు యంపీటీసిలు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయునికి సత్కారం

**సిద్దవరం(రాపూరు), సెప్టంబరు13ప్రభాతవార్త** రాపూరు మండలంలోని సిద్దవరం ఎంపీపి ఎస్ మెయిన్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పనిసర్ధుబాటులో బాగంగా రాపూరు న్యూఎస్‌సీ కాలనీకి బదిలీ అయిన షేక్ మన్నూరు గౌస్‌మోహిద్దీన్‌కు బుదవారంపాఠశాలలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాపోధ్యాయురాలు సయ్యద్ షకీలా మాట్లాడుతూఉద్యోగ భాద్యతలు చేపట్టిన కొద్ది రోజులలోనే గౌస్ పిల్లలతో మమేకమయ్యి వారి అభిమానాన్ని చూరగోన్నారని తెలిపారు.అనంతరం ప్రవాస భారతీయుడు జలీల్ అహమద్‌తో పాటు, పాఠశాలలోని చిన్నారులో ఆయనకు శాలువా కప్పి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన గౌస్ విద్యార్ధులకు చాక్‌లెట్లు,బిస్కెట్‌లు పంచిపెట్టారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి



**వింజమూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసే మండలపాలకు ,ఉత్సవ నిర్వహణకు కమిటీ సభ్యులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సి.హెచ్.కోటిరెడ్డి తెలిపారు. మండలపాలను ఏర్పాటు చేసుకునేందుకు కమిటీసభ్యులు తమకు సంబంధించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. వారి గుర్తింపు కార్డు నఖలు కాపీలను పోలీసులకు చూపాలన్నారు. పంచాయతీ కి సంబంధించిన స్థలాల్లో వినాయక విగ్రహలను ఏర్పాటు చేసేవారు ముందుగా స్థలం అనుమతి పొందాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ ల నుండి అనుమతి తీసుకోవాలని, వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా మండలపాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపంలో ప్రతిష్టించనున్న విగ్రహాల ఎత్తు, బరువు , ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, నిమజ్జన ప్రదేశం, నిమజ్జన మార్గం, నిమజ్జనం చేసే వాహన వివరాలను విధిగా పోలీసులకు తెలియజేయాలన్నారు. మండపాల వద్ద రాత్రి 45, పగలు 55 డెసిబుల్ శబ్దం పెంచకుండా ఉండేలా స్పీకర్లు ఉపయోగించాలన్నారు. లౌడ్‌స్పీకర్లు ఉదయం 6నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీవారు కాపలా ఉండాలన్నారు. రాత్రి సమయంలో నగదు, బంగారం ఉంచరాదన్నారు. వినాయక విగ్రహాలను రోడ్డుపై ఏర్పాటు చేయరాదన్నారు. ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా ఏ పనిచేయరాదన్నారు. వినాయకచవితి నుండి నిమజ్జనం వరకు జరిగే పూజా సమయాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరగాలన్నారు.

## మండలానికి 164పెన్షన్లు మంజూరు



**వింజమూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** వింజమూరు మండలానికి నూతనంగా ప్రభుత్వం 164 పెన్షన్లను మంజూరు చేసిందని ఎంపిడిఒ రాజేష్‌బాబు తెలిపారు. మంజూరైన పెన్షన్లను బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేశారన్నారు. వింజమూరు-5 సచివాలయ పరిధిలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ సృజన, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మండల తాజా,మాజీ కన్వీనర్లు రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎంపిడిఒ రాజేష్‌బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న 138పెన్షన్లు, 13న 164 పెన్షన్లు ప్రభుత్వం ఈనెలలో 302 పెన్షన్లను మంజూరు చేశారన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లు అందజేసిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చాకలికొండ వైద్యాధికారి మురళీధర్, 5వ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 4లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులు



**వింజమూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు ఎస్సీకాలనీలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణపనులకు భూమి పూజ నిర్వహించారు. స్థానిక ఎంపిటిసి సభ్యులు గువ్వల మల్లిఖార్జున నిర్మాణపనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ఎంపిటిసి నిధులతో సిసిరోడ్డు నిర్మాణాలను చేపట్టామన్నారు. ప్రస్తుతం ఎస్సీ కాలనీలో 105మీటర్ల సిసిరోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, వైసిపి నాయకులు చంద్రశేఖర్, కొండలరావ్, ధనాల రమణయ్య, ధనాల రామారావ్, అంకి శామ్యూల్, అంకి బాలరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీరాములు, కాలనీవాసులు పాల్గొన్నారు .

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం




**మర్రిపాడు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని తిక్కవరం ఎంపియుపి పాఠశాలలో బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులను పేరెంట్స్ కమిటీ ఘనంగా సన్మానించింది. బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు శ్రీహరి, , మురళి, వెంకటరామయ్య, మరియమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమొంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు చంద్రా నారాయణస్వామి ఉపాధ్యాయులు శారద, పద్మ, విద్యార్థులు , పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు



**అల్లూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** అల్లూరు హరిజనవాడ 2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికికావలి సిడిపివో కె.సౌజన్య ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సెప్టెంబరు 1వ తేది నుండి 30వ తేది వరకు జరిగే పోషకాహార మాసోత్సవాలలో భాగంగా తల్లులు, గర్భవతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వెయ్యి రోజుల సంరక్షణలో తల్లి పాలు, పోషకాహారం, గ్రోత్ మానిటేరింగ్ గురించి అవగాహన కల్పించామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కల్గిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎక్కువగా ఆకుకూరలు, గుడ్లు, పప్పుదినుసులు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎ.రాజేశ్వరి, మహిళా పోలీస్ కళ్యాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్య సురక్ష సమావేశం

**ఉలవపాడు, సెప్టెంబర్13, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం ఆరోగ్య సురక్ష సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిహెచ్సి డాక్టర్లు,ఎంపీడీలో ఎల్.చెంచమ్మ ఎమ్మార్వో బ్రహ్మయ్య,ఎంఈఓ ఎంవివి ప్రసాద్‌రావు,రమణయ్య,పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని పీహెచ్సీల ఏఎన్ఎంలు,మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ నెల 18నుండి మండలంలో ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ క్లస్టర్ వారీగా జరుగుతుంది.వాలంటీర్లు,ఏఎన్ఎంలు వారి క్లస్టర్‌లోని అన్ని గృహాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య వివరాలను నమోదు చేసుకుంటారు.వీరందరికీ వచ్చే నెల నుండి జరిగే సచివాలయాల్లో మెడికల్ క్యాంపులు డాక్టర్లచే వివిధ పరీక్షలు చేయించి మందులు ఇచ్చితగిన సహకారం డాక్టర్లు అందజేస్తారని ఎంపీడీవో తెలిపారు.పిహెచ్‌సి డాక్టర్లు మాట్లాడుతూ వారికి అవసరమైన మెడికల్ టెస్టులు నిర్వహించి వారికి తగిన ఆరోగ్య సేవలు అందిస్తారని తెలిపారు.ఎంఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్యాంపులు జరిగే పాఠశాలలు క్యాంపులకు తగిన వసతులను ఏర్పాటు చేస్తాయని పాఠశాల హెడ్మాస్టర్లు వారి పాఠశాలలో ఉన్న రక్తహీనత కలిగిన ఇతర అనారోగ్య కారణాలు కలిగిన పిల్లలను కూడా ఈ క్యాంపులో పరీక్షిస్తారని తెలిపారు.ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ పాఠశాలల హెడ్మాస్టర్లు విద్యార్ధుల ఆరోగ్య పరిస్థితులను ఈ క్యాంపుల ద్వారా అందరికీ మేలు జరుగుతుందని తెలిపారు.

## రాపూరు మండల వైసిపి కన్వీనర్‌గా పాపకన్ను దయాకర్ రెడ్డి



**రాపూరు, సెప్టంబరు13ప్రభాతవార్త** రాపూరు మండల వైసిపి కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నాయకుడు పాపకన్ను దయాకర్ రెడ్డిని, రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రాపూరు మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకటసుబ్బయ్యను ఎంపిక చేస్తూ తీర్మనించినట్లుతెలిసింది. బుదవారం రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వీరితో పాటు మార్కెటింగ్ డైరెక్టర్‌లుగా లైటింగ్ ఖాధర్ భాషా, గుండవోలుకు చెందిన మల్లిరెడ్డి సంజీవ రెడ్డిలను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ సమావేశంలోతీసుకున్న నిర్ణయం మేరకు వీరి పేర్లను నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి పంపి వారి ద్వారా ఈ కమిటీలు ఎంపిక చేయాలని నిర్ణయించారు. దీంతో పాటు రాపూరు పట్టణ వైసిపి ఆధ్యక్షునిగా రాపూరుబిట్ 1 సచివాలయం కన్వీనర్ మాదమాల పిచ్చిరెడ్డిని ఎంపిక చేసి తీర్మానం చేసినట్లు తెలిసింది.ఈ సమావేశంలోపాపకన్ను మధుసూధన్ రెడ్డితో పాటు మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, సినియర్ నాయకులుకయ్యూరు చెంచురామి రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి నారాసింహ రెడ్డి,నెల్లూరుశివకుమార్ రెడ్డి వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి, కె.మదురెడ్డి, పి. శ్రీధర్ రెడ్డి, యం.రమణా రెడ్డి, వంకివోలు కోటేశ్వర రెడ్డి, పలువరు యంపీటీసీలు, పలు గ్రామాల సర్పంచ్‌లు వైసిపి నాయకులు వున్నారు.

## రేపు రాపూరులో జగనన్నకు చేపుదాం

**రాపూరు, సెప్టంబరు13ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో ఈ నెల 15వ తేది శుక్రవారం జగనన్న కు చేపుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాపూరు యంపీడీఓ అప్పాజీ తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో నిర్వహించే ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ హరినారాయణ్‌తో పాటు జిల్లాలోని వివిద శాఖలకు చెందిన అధికారులు,మండలంలోని అన్ని శాఖలఅధికారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## నమ్మి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తా



**మర్రిపాడు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** నన్ను నమ్మి రాష్ట్ర క్యాడర్ పదవిని అప్పగించిన ఆత్మకూరు శాసనసభ్యులు మేపాటి విక్రమ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వైసిఇప ఐటి వింగ్ జోనల్ సిక్స్ ఇన్ చార్జ్ జి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి వైసిపి ని అంటిపెట్టుకొని ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో కష్టపడి పార్టీ గెలుపులో భాగస్వామ్యమై వైసిపి గెలుపుకు తనవంతు కృషి చేసిన ఆత్మ కూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలోని సింగనపల్లి గ్రామానికి చెందిన జి.వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర క్యాడర్ పదవిని అప్పగిచడంపై మంల ప్రజానీకం ఆనందం వ్యక్తంచేశారు.

## ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకోండి

**చేజర్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:**చేజర్ల మండలం 15గ్రామ సచివాలయాల్లో నేటి నుండి జరిగే ఆధార్‌సేవలను ఆయా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి షేక్ కరిముల్లాబుధవారం తెలిపారు. ఈసందర్భంగా దూరుపల్లి, చిత్తలూరు, నెర్నూరు, ఏటూరు, వావిలేరు, నాగులవెలటూరు, పాతపాడు, పెరమల్లపాడు, తూర్పుపల్లి, పాడేరు, మాముదూరు, మ డపల్లి, యనమదల ,కోటితీర్థం, చేజర్ల, ఆయా గ్రామ వార్డు సచివాలయాల్లో జరుగుతాయన్నారు. ఆయా గ్రామ సచివాలయాల్లో ఆధార్‌సేవల గురించి వివరాలు తెలుసుకొని వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు



**ఇందుకూరుపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** మండలంలోని కొలిమిట్టపాలెంలోని పాడుబడిపోయిన బంగ్లాలో పేకాట స్థావరంపై ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వీరేంద్రబాబు మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు తన సిబ్బందితో దాడి చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 14 మంది 91,000 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఎస్సైతో పాటు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ ప్రశాంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలేనిరాహారదీక్షలు

**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర కమిటీ పిలుపులో భా గంగా కావలి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా కావలి నియోజకవర్గ స్థాయి రిలేనిరాహారదీక్షలు బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ నెల 18 నుండి జరగనున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో నియోజకవర్గ కన్వీనర్ అక్కిలిగుంట ఏసురత్నం మాదిగ, ఎంఎస్‌పి మండల కన్వీనర్ శివయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయిన మనోహర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ మందా రసూల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కొంజేటి రామమోహన్ మాదిగ, బోగోలు మండల ఎంఎస్‌పి కన్వీనర్ వై.జైరాజ్ మాదిగ,మందా మహేష్ మాదిగ, దర్శిగుంటవెంకటేశ్వర్లు, నూనెసుధాకర్, పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు కార్లలో తిప్పి.. అయ్యాక రోడ్డు మీద నడిపిస్తున్నారు



**ఇందుకూరుపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** మండలంలోని రాముడపాలెం మజారా పల్లెపాలెం మత్స్యకార సోదరుల పిలుపు మేరకు జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గం కేర్ టేకర్ గుడి హరికుమార్‌రెడ్డి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారు 100 కుటుంబాలు 30 సంవత్సరాలుగా జీవిస్తున్నాయి. వీరికి రోడ్డు మార్గం ఉన్నా బస్సు సౌకర్యం లేదు. నాయకులు ఎన్నికల ముందు కార్లలో తీసుకెళ్లి ఓట్లు వేయించుకుని తర్వాత రోడ్డు మీద వదిలేస్తున్నారు. సముద్రం ఆనుకుని ఉన్న గ్రామంలో అంతా ఉప్పునీరే తాగడానికి గుక్కెడు నీళ్లు కూడా లేవు. చిన్న ఆసుపత్రి కూడా లేదు. ఎవరికైనా జబ్బు చేసినప్పుడు ఆసుపత్రిలో వెళ్లాలంటే 10 మైళ్లు వెళ్లాలి. కానీ బస్సులు రావు, ఆటోలు లేవు. పిల్లల చదువుకోవాలి అంటే ఎలా వెళ్ళాలి, వేటకూడా సాగట్లేదు. బయట పనులకి వెళ్లాలి అంటే ఎలా ఇక్కడ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వచ్చారు. కానీ ఎటువంటి ప్రయోజనం లేదు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం, తాగునీరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మోహన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, అశ్వక్, వెంకటరావు, స్థానికులు సోమయ్య, పోలయ్య, సబ్బు, యలమందయ్య, మహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.